




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 11 ఫిబ్రవరి 2026


## చెత్త శాపమై మారింది...
# కాలనీ వాసులకు ఊపిరాడక...

- కాలనీలో చెత్తగుట్టలు.... దుర్వాసనతో కాలనీల ప్రజలు అల్లకల్లోలం...
- లక్షలు పెట్టి ఇండ్లు కొన్నాం.... చెత్త కుప్పల మధ్య జీవనం....
- నిత్యం ఘాటైన వాసనలు... నరకం చూస్తున్న కుటుంబాలు....
- రామ్కికి తరలించాల్సిన చెత్త కుప్పలు...
- ఇళ్ల మధ్యలో తగలబెడుతున్న దృశ్యం..
- జోనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేత...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని సర్వే నం.993 లో గార్బేజ్ కలెక్షన్స్ సెంటర్ పేరిట చెత్త డంపు యార్డు నిర్వహిస్తున్నారు. నిత్యం పట్టణంలో సేకరించిన చెత్తను ప్రతిరోజు హైదరాబాద్ లోని జవహర్ నగర్ కు తరలించాలి, కానీ అక్కడికి తరలించకుండా ఏడాది నుంచి చెత్తను సర్వే నం.993 లో వేస్తున్నారు. మంగళవారం కాలనీ వాసులు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రామ్ కి సంస్థకు తరలించాల్సిన చెత్తను కాలనీ మధ్యలోనే అక్రమంగా డంపు చేస్తున్నారని జోనల్ మేనేజర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

మిగతా 2 లో..

## స్వేచ్ఛాయుతంగా ఎన్నికల
# విధులు నిర్వర్తించాలి

- రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ టికె .శ్రీదేవి .
- పారదర్శక ఎన్నికల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

– మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి ,ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో..

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవాలి



8 లో..

## పోలింగ్ ప్రశాంతంగా జరగాలి.



6 లో..

## గ్రామ పాలనలో కీలక పాత్రధారులు సర్పంచ్



2 లో..

## మున్సిపాలిటీలలో 100 శాతం
# ఓటింగ్ నమోదు కావాలి



- సెలవు రోజు అని ఓటు వేయకుండా ఇతర పనులకు వెళ్లొద్దు
- తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు అయింది
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సెలవు రోజు అని ఇతర పనులకు వెళ్లకుండా మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మాట్లాడు తూ.. జిల్లాలోని నాలుగు

మిగతా 2 లో..

# చెత్త శాపమై మారింది...
# కాలనీ వాసులకు ఊపిరాడక...



(మొదటి పేజీ తరువాయి..)

టైలర్స్ కాలనీ, త్రిపుర కాలనీ, టీచర్స్ కాలనీ, శంకర్ యాక్సిస్ కాలనీ, గోల్డెన్ ప్లమ్స్ కాలనీ , మోడీ అకౌంట్ తో పాటు అమీన్పూర్ బీరంగూడ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏడాది కాలంగా చెత్తగుట్టలు అలాగే పేరుకుపోయి సమస్య తీవ్రతరమైంది, అని తెలిపారు.చెత్త తొలగింపులో నిర్లక్ష్యంతో కాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నారు, అని ఆయన అన్నారు.దుర్వాసనతో రోజువారి జీవనం నరక ప్రాయంగా మారింది, అని తెలిపారు.దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన చెందుతున్నామని తెలిపారు.అర్థ రాత్రులు దుర్వాసనతో, చెత్త తగలబెట్టడంతో కాలనీలోని ప్రజలు ఊపిరాడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని అన్నారు.పిల్లలు వృద్దులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు, అని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసులతో కలిసి జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని వెంటనే ఈ యొక్క డంపుయార్డ్ ను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# స్వేచ్ఛాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి



(మొదటి పేజీ తరువాయి..)

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ టి.కె. శ్రీదేవి పరిశీలించారు . ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ ..ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని పోలింగ్ ప్రెసైడింగ్ అధికారులకు సూచించారు. వారు నిర్వహించాల్సిన విధులు,చేయాల్సిన ఏర్పాట్ల వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన కమిషనర్ టి.కె. శ్రీదేవిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కోసం చేబట్టిన సమగ్ర ఏర్పాట్లపై కలెక్టర్ ,కమిషనర్‌కు వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలలో 100 శాతం
# ఓటింగ్ నమోదు కావాలి



(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపా లిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొని 100% ఓటింగ్ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధానమంత్రి కైనా.. సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ ,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి భయం గాని ,పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని ,ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ఓటింగ్ నమోదయిందని, మున్సిపాలిటీలలో 100% ఓటింగ్ నమోదు కావాలని కోరారు.

# గ్రామ పాలనలో కీలక పాత్రధారులు సర్పంచ్

## ఉప సర్పంచ్ విధులు & బాధ్యతలు గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశకుడు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగంలోని 73వ సవరణ చట్టం ప్రకారం గ్రామ పాలనకు కేంద్ర బిందువుగా గ్రామ పంచాయతీ పనిచేస్తుంది. ఆ పంచాయతీకి నాయకత్వం వహించేది సర్పంచ్, సహాయకుడిగా ఉప సర్పంచ్ వ్యవహరిస్తారు.గ్రామాభివృద్ధి, నిధుల వినియోగం, ప్రజల సమస్యల పరిష్కారమే వారి ప్రధాన బాధ్యత.సర్పంచ్ విధులు అధికారాలు, బాధ్యతలు. గ్రామ పంచాయతీ సమావేశాల నిర్వహణ గ్రామ పంచాయతీ సమావేశాలను పిలవడం తీర్మానాలు అమలయ్యేలా చూడడం వార్డు సభ్యుల అభిప్రాయాలను సమన్వయం చేయడం అభివృద్ధి పనుల అమలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తాగునీటి సరఫరా పాఠశాలలు, అంగన్వాడీలు, స్మశానాలు పారిశుధ్యం, చెత్త నిర్వహణ ప్రభుత్వ పథకాల అమలు ఎన్ఆర్ఈజీఎస్ పీఎం ఆవాస్ యోజన స్వచ్ఛ భారత్ దళిత బంధు, బీసీ, మైనార్టీ సంక్షేమ పథకాలు ఇంటి నిర్మాణ అనుమతుల్లో సర్పంచ్ జోక్యం ఎంతవరకు?

సర్పంచ్ చేయవలసినవి

దరఖాస్తును పంచాయతీ రికార్డుల్లో నమోదు చేయించడం నిబంధనల ప్రకారం ఉందో లేదో పరిశీలన గ్రామ పంచాయతీ తీర్మానం తీసుకోవడం

సర్పంచ్ చేయకూడనివి

వ్యక్తిగత ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం లంచాలు తీసుకోవడం అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇవ్వడం చివరి అనుమతి అధికారం:

పంచాయతీ కార్యదర్శి / సంబంధిత ఇంజినీరింగ్ విభాగం ఉప సర్పంచ్ చెక్ పవర్ ఎలా ఉపయోగించాలి? సర్పంచ్‌కు చెక్ పవర్ పంచాయతీ నిధుల ఖర్చుపై సంతకం చేసే అధికారం ఉప సర్పంచ్ పాత్ర ప్రతి బిల్లును పరిశీలించడం పనులు వాస్తవంగా జరిగాయా లేదా చూడడం అనుమానాస్పద ఖర్చులపై అభ్యంతరం చెప్పడం సర్పంచ్ + ఉప సర్పంచ్ ఇద్దరి సంతకాలు తప్పనిసరి ఇదే చెక్ పవర్ అసలు ఉద్దేశ్యం నిధుల దుర్వినియోగం అడ్డుకోవడం భూ సంబంధిత వ్యవహారాల్లో సర్పంచ్ పాత్ర ఎంతవరకు?

సర్పంచ్ చేయవచ్చు

సమస్యను గుర్తించి రెవెన్యూ అధికారులకు తెలియజేయడం ప్రజల తరఫున వినతి ఇవ్వడం సర్పంచ్ చేయరాదు ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరించడం అసైన్డ్ భూములపై వెంచర్లకు మద్దతు లేఅవుట్ అనుమతులు తానే ఇచ్చినట్టు వ్యవహరించడం భూ వ్యవహారాల పూర్తి అధికారం:తహసిల్దార్ ఆర్డీఓ కలెక్టర్ నిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఏ చర్యలు ఉంటాయి? చట్టపరమైన చర్యలు ఆడిట్ అభ్యంతరాలు వివరణ నోటీసులు సస్పెన్షన్ పదవి తొలగింపు క్రిమినల్ కేసులు అవినీతి నిరోధక చట్టం ఐపీసీ సెక్షన్ల కింద కేసులు సర్పంచ్ విధులు సక్రమంగా నిర్వహిస్తే ప్రజలు ఏం చేయాలి? ప్రజల బాధ్యత మంచి పనులకు మద్దతు ఇవ్వాలి గ్రామ సభలకు హాజరుకావాలి అభివృద్ధి పనులపై సూచనలు ఇవ్వాలి మంచి పాలనకు ప్రజల సహకారం తప్పనిసరి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ చేయవలసిన అసలైన పని రాజకీయాలకు అతీతంగా పాలన ప్రతి వర్గానికి సమాన న్యాయం పారదర్శక నిధుల వినియోగం అధికారులతో సమన్వయం ప్రజల మధ్య ఉండి సమస్యలు వినడం సారాంశం సర్పంచ్ అంటే అధికారం కాదు బాధ్యత గ్రామాన్ని దోచుకునే హక్కు కాదు గ్రామాన్ని తీర్చిదిద్దే అవకాశం



# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను ప్రాణాపాయం నుంచి కాపాడిన మెడికవర్ వైద్యులు




**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదాల సమయంలో మొదటి గంట అత్యంత కీలకమని, సరైన సమయంలో ఆసుపత్రికి చేరి చికిత్స పొందితే ఎంతటి తీవ్రమైన గాయాల నుంచైనా రోగిని రక్షించవచ్చని డా. ముడవత్ శశి వర్ధన్, కన్సల్టెంట్ ట్రామా & జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ తెలిపారు. ఈ కేసులో అన్ని విభాగాల వైద్యులు సమన్వయంతో పనిచేయడం వల్లే రోగిణి ప్రాణాలు దక్కాయని ఆయన పేర్కొన్నారు. ఇస్నాపూర్ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా భారీ వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి అంచునకు చేరిన 58 ఏళ్ల మహిళకు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్‌లోని వైద్యులు సమయానికి చికిత్స అందించి విజయవంతంగా ప్రాణాలను కాపాడారు. ప్రమాదంలో ఆమెకు ఛాతీకి తీవ్రమైన దెబ్బ తగిలి పక్క ఎముకలు విరగడం, ఊపిరితిత్తులకు గాయం, పొట్టలోని ప్లీహం (స్ప్లీన్) చీలిపోవడం, నడుము భాగంలోని ఎముకలు అలాగే కుడి తొడ మరియు కాలి ఎముకలు తీవ్రంగా విరగడం వంటి అనేక ప్రమాదకర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆమెను అత్యవసర స్థితిలో మెడికవర్ హాస్పిటల్స్‌కు తరలించారు. ఆసుపత్రికి చేరుకునే సమయంలో రోగిణి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, వైద్యులు వెంటనే ఆమెను ఐసీయూలో చేర్చి చికిత్స ప్రారంభించారు. పొట్టలో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం జరుగుతున్నట్లు గుర్తించిన వైద్యులు ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సను డా. బర్జీ సాయి దిలీప్, కన్సల్టెంట్ జనరల్, లేజర్ & లాపరాస్కోపిక్ సర్జన్ విజయవంతంగా నిర్వహించగా, అనస్థీషియా మరియు నొప్పి నియంత్రణ బాధ్యతలను డా. శ్వేత రాపోలు, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ & ఇంటర్వెన్షనల్ పెయిన్ ఫిజీషియన్ సమర్థవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలో భాగంగా దెబ్బతిన్న ప్లీహాన్ని తొలగించారు. అనంతరం విరిగిన కుడి తొడ మరియు కాలి ఎముకలకు ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా రాడ్లు, ప్లేట్లు అమర్చారు. చికిత్స మొత్తం సమయంలో ఐసీయూలో రోగిణిని నిరంతరం పర్యవేక్షిస్తూ డా. రాజు సికిలమ్మెట్ల, కన్సల్టెంట్ ఇంటెన్సివిస్ట్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ బృందం కీలక సేవలు అందించింది. కొన్ని రోజుల పాటు వెంటిలేటర్ మరియు ఆక్సిజన్ సహాయంతో చికిత్స పొందిన రోగిణి క్రమంగా కోలుకుని, ప్రస్తుతం మాట్లాడే స్థితిలో పూర్తిగా స్థిరమైన ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక అత్యవసర మరియు ట్రామా వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన బహుశాఖ వైద్య బృందం కారణంగా ఇలాంటి అత్యంత క్లిష్టమైన రోడ్డు ప్రమాద కేసుల్లోనూ విజయవంతమైన చికిత్స సాధ్యమవుతోందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్




**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ప్రధాన రహదారి నుండి ప్రాథమికోన్నత పాఠశాల మీదుగా అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ మీడియం పాఠశాల వరకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 25 లక్షల నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను మంగళవారం నాడు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, ఎంపీడీఓ ఎంఎం షరీఫ్, పూజాకార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లో భాగంగా రాయికోడ్ లో సీసీ రోడ్డును మంజూరు అయ్యేందుకు కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కేదరినాథ్ పాటిల్, యేసయ్య, రాయికోడ్ గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధతుకారం, ఉప సర్పంచ్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ల, ప్రజాప్రతినిధులు, నా యకులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు, సంగమేశ్వర్ పాటిల్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున నగర్ కాలనీ లో 1.00 కోట్ల సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి తో కలిసి కాలనీ మెయిన్ రోడ్ లో కొబ్బరికాయ కొట్టి 1.00 కోట్ల సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. అలాగే కాలనీ లో రిటైనింగ్ వాల్ పనులు త్వరలోనే మంజూరు అయి పనులు ప్రారంభం అవుతాయి అని కార్పొరేటర్ గారు తెలిపారు. వారితో ప్రధాన కార్యదర్శి ఎం విఠల్, బలరాం, బాగయ్య, శాంతారాం, కాశీనాథం, అరుణ్ సింగ్, కిష్టయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రఘుపతి, కృష్ణ రెడ్డి, నర్సింహ గౌడ్, నీలకంఠం, విఆర్ఎల్ఎన్ మూర్తి, శ్రీనివాస్ రావు, మహిపాల్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ చారి, బాలు, కృష్ణమూర్తి, ప్రసాద్, రాజు, శ్రీరాములు, రాఘవ రావు తదితరులు.

# విజేత దినపత్రిక క్యాలెండర్ ను అవిష్కరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, ఎంపీడీఓ ఎంఎం షరీఫ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సూపరిండెంట్ నర్సింహారెడ్డి, వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కేదరినాథ్ పాటిల్, యేసయ్య, రాయికోడ్ గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధతుకారం, ఉప సర్పంచ్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు సంగమేశ్వర్ పాటిల్ గ్రామ పెద్దల చేతులమీదుగా విజేత దినపత్రిక 2026 క్యాలెండర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చేయాలని అలాగే మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను విజేత దినపత్రిక ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల దృష్టికి తీసుకెళ్తు వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.



# వైద్యాధికారికి ఆశాల సమ్మె నోటీస్...

**టెక్మాంకి, మేజర్ న్యూస్:**

12న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా మండల పరిధిలోని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ తేజకు సిఐటియు



జిల్లా నాయకులు తిప్పారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని. ఆశా వర్కర్లను సీనియారిటీ ప్రతిపాదికన పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియూ నాయకులు సంగ ఎల్లయ్య, ఆశాలు కుంట రమ, కోహెడ కమలాదేవి, బోనగిరి శంకరమ్మ, పులి తృతీయవర్ణ, లక్ష్మి, హారిక, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

## మండల పశువైద్యాధికారి డాక్టర్ గణేష్



**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్ :**
పశువులకు ముందస్తుగా వ్యాధులు రాకుండా ఉండేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని న్యాల్కల్ మండల పశువైద్యాధికారి డాక్టర్ గణేష్ అన్నారు మంగళవారం నాడు మండల పరిధిలోని రామ్ తీర్థ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భస్థ పరీక్షలు సాధారణ చికిత్సలు చేసి తగిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పశు పోషణ పాడి పశువుల పెంపకం గురించి అవగాహన కల్పించి దూడలకు నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ శిబిరంలో 14 పాడి పశువులకు గర్వస్థ పరీక్షలు, 4 పశువులకు టీకాలు, 80 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, 8 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ , గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి, ఎల్ ఎస్ ఏ రమేష్, వి ఏ శ్రీనివాస్, గోపాల మిత్రలు జనార్ధన్ రెడ్డి, ధన్ రాజ్, హుసేని, నాగప్ప, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం



**నిజాంపేట్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ వార్డ్ మెంబర్ సభ్యులు గ్రామ గ్రామ పెద్దలు గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పాలు సమస్యలపై మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వెంటనే గ్రామాల్లో ఉన్న సమస్యలకు స్పందించి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులకు పడుతున్న నేపథ్యంలో మరొక రేషన్ షాప్ కి అలాగే ఆరోగ్య కేంద్రం టిబి పరీక్షలు పలు రకాల జబ్బులకు వైద్యులు అందుబాటులో ఉంటామని గ్రామ ఆశ వర్కర్ లు గ్రామ సభలో చెప్పడం జరిగింది రానున్న వేసవికాలంలో గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా ఉండటానికి ముందస్తు చర్యల కోసం మన స్కూల్లో ఉన్న బోరు మోటర్ నుండి ఆ పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ కి కలెక్షన్ ఇవ్వటం కోసం ఎక్కడున్నా పరిస్థితులను పర్యవేక్షించడం జరిగింది అలాగే గ్రామ పరిధిలోని హైవే రోడ్డు నుండి మినీ గురుకులం వరకు విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ మరియు పంచాయతీ పాలకవర్గం అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఎలా నిర్మిస్తున్నారు మరియు ఏవైనా అవకతవకలు జరుగుతున్నాయని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సందర్శించిన హౌసింగ్ పీడీ మరియు హౌసింగ్ ఏఈ ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్.డీ.పీ.

## ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ





**పటాన్ చెరు మేజర్ న్యూస్.**
...హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయంలో 'ఉన్నత విద్యలో మూల్యాంకనం'పై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఈనెల 13-14 తేదీలలో నిర్వహిం చనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలిత-ఆధారిత అంచనా పద్ధతు లను రూపొంది ంచడానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్ప ందిస్తూ, ఈ కార్యక్రమం విమర్శ నాత్మక ఆలోచన, వాస్తవికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణ ికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు. బెంగళూ రులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధా నించబడిన నిర్మాణాత్మక, సంగ్రహ ణాత్మక, ప్రామాణికమైన మూల్యాం కనాలపై ఆచరణాత్మక అంతర్ధ్ష్టులను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటి ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది




**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీలకు ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు మంగళవారం జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో తరలించారు. జిన్నారం మున్సిపాలిటీలోని 20 వార్డులకు గాను 12,476 మంది ఓటర్లు, గడ్డపోతారం మున్సిపాలిటీ లోని 18 వార్డులకు గాను 11,983 మంది ఓటర్లు నేడు జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి మున్సిపల్ కమిషనర్లు సిహెచ్ తిరుపతి, వెంకటరామయ్య సర్వం సిద్ధం చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ పంపిణీ

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐసిఐఎంఎస్ సంస్థ అక్షయపాత్ర సౌజన్యంతో 200 స్కూల్ బ్యాగులను మంగళవారం అందించారు. బ్యాగులతోపాటు విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రిని అందించి విద్యాభివృద్ధికి సహకరించడం పై సంస్థ ప్రతినిధులను హెచ్ఎం అంజయ్య అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్లో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట

**జిన్నారం మేజర్ న్యూస్:**

**కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ ఏ డి ఈ మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి**

బొల్లారం డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఈ మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి లు ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలని వారు సూచించారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రజా బాట ఉద్దేశమన్నారు. వినియోదారులను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చేసేలా సిబ్బందితో ముం దుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్లు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

కోహిర్ మున్సిపాలిటీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్టాంగ్ రూమ్ నీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. కోహిర్ మున్సిపాలిటీ మండలం కేంద్రం లో గల కళాశాలలో , ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేశారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని చెప్పారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించు కోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. రెవిన్యూ డివిజన్ అధికారి దేవుజ. మున్సిపల్ కమిషనర్. తహసిల్దార్. సుప్రజా పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కోర్సుతో ఉజ్వల భవిష్యత్తు



పాలిటెక్నిక్ కోర్స్ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపల్ అలుగోజు గోవర్ధన్ అన్నారు,నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పాలిసెట్ - 2026 అవగాహన కార్యక్రమాన్ని రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు అలుగోజు గోవర్ధన్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు...ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి తరువాత గల విద్యా అవకాశాలు వివరిస్తూ... పాలిసెట్-2026, పాలిటెక్నిక్ విద్య, వివిధ పాలిటెక్నిక్ లలో గల వివిధ రకాల కోర్సులు, వాటి ప్రయోజనాలను వివరించి ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పకుండా పాలిసెట్-2026 పరీక్షకు నమోదు చేసుకొని, పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయాలని సూచించారు. అలాగే స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కోచింగ్ కూడా ఇవ్వనున్నట్లుగా ఆయన తెలియజేశారు.ఉచిత కోచింగ్, పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన వివరాలకు పాలిటెక్నిక్ కళాశాలలో జి.మధుబాబు లైబ్రేరియన్ ని సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ సందర్భముగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పాతూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను ప్రశంసిస్తూ... పాలిసెట్ -2026 రాసి పాలిటెక్నిక్ డిప్లొమా లో చేరి, డిప్లొమాను పూర్తి చేసుకొని ఉద్యోగములో తొందరగా స్థిర పడాలని సూచించారు...పాలిటెక్నిక్ కళాశాల ఈసీఈ విభాగ అధిపతి వై. రాజు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకొని డిప్లొమాలో చేరి ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

## ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, చేర్యాల విద్యుత్ ఏఈ కనకయ్య

**చేర్యాల :**



నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రజా బాట లక్ష్యమని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, చేర్యాల విద్యుత్ రూరల్ ఏఈ కనకయ్య అన్నారు. మంగళవారం ఆకునూరులో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా పలు విద్యుత్ నియంత్రికలు, స్తంభాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ సమస్యలను తెలుసుకుంటారన్నారు. వెంటనే స్పందించి లోల్టేజ్ లో భాగంగా బీసీ కాలనీ, ఖచ్చిరు వద్ద 25కేవీ రెండు నియంత్రికలు ఏర్పాటు చేసి లోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కర్నాల సంపత్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, ఎండి హైమద్, జూపల్లి కార్తీక్ రెడ్డి, అందె లక్ష్మి, సూర అనిత, తాడికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, సుంచు హేమ, గణపురం బాల నర్సమ్మ, మంతపురి భాగ్యలక్ష్మి, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేసినా రాజకీయ కుట్రలా?

## జగ్గారెడ్డిపై కేసు నమోదు అన్యాయం
## కాంగ్రెస్ సీనియర్ నేత డా. ప్రభుదాస్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పర్యటన సందర్భంగా హోటల్ వద్ద టిఫిన్, టీ తాగడం మానవ సహజ చర్య మాత్రమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభుదాస్ స్పష్టం చేశారు. బైక్‌పై వెళ్తున్న సమయంలో అక్కడున్న పేదవారు సహాయం కోరగా, మానవతా దృక్పథంతో తన సొంత నిధులతో సాయం అందించారని, అందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉందన్న సాకుతో ప్రతిపక్షాలు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం రాజకీయ కుట్రేనని డా. ప్రభుదాస్ ఖండించారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపిస్తూ సేవ చేస్తున్న జగ్గారెడ్డిపై ఇలాంటి చర్యలు చేయడం అన్యాయమని, ప్రజలు ఈ వాస్తవాన్ని గమనించాలని ఆయన కోరారు.

# డివైడర్ ను ఢీకొన్న బైక్ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, చేర్యాల పట్టణానికి చెందిన తాహేర్ యూనియన్ బ్యాంక్ సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తాహేర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయని తెలిపారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది గాయపడిన ఇద్దరినీ చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.


# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం


**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండలంలోని చేబర్తి గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు గర్భ నిర్ధారణ పరీక్షలు కృత్రిమ గర్భవతి సూదులు దూడలు నటన నివారణ మందులు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శిరీష గారు మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను గోపాలమిత్రుల సేవలను ఉపయోగించుకోవాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్ డాక్టర్ వినయ్ వి ఎల్ వో భాస్కర్ ఓఎస్ కృష్ణ గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్ గోపాలమిత్రులు కిషన్ యాదగిరి పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కొత్తరాతి చిత్తాలను గుర్తించిన తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు:





**కొల్చారం సూర్య మేజర్ న్యూస్..**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కొత్తరాతి చిత్రాలతావుతెలంగాణ శతాధిక రాతి చిత్రాల తావులలో కొత్తతావొకటి చేరిందికొత్త రాతి చిత్రాలతావును గుర్తించిన కొత్త తెలంగాణ చరిత్రబృందం పరిశోధకుడు కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యుడు మచ్చ ప్రణయ్ కుమార్ అన్వేషణలో మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపురం గ్రామం బయట కొత్త రాతిచిత్రాల తావు వెలుగుచూసింది. 17□99‘95.8“ల ఉత్తర అక్షాంశాలు, 78□21‘22.7“ తూర్పు ఒఖాం శాలమీద ఉన్న ఈ రాతిచిత్రాలతావులో ఎరుపురంగు నింపిన 5 పెద్దకొమ్ముల ఎనుబోతుల బొమ్మలు చిత్రించ బడ్డాయి. మరికొన్ని రంగు కొల్పోయి గుర్తుపట్టరానివిధంగా వున్నాయి. ఈ తావులో కొన్ని సూక్ష్మరాతి (మైక్రోలిథ్స్) పనిముట్లు లభించాయి. ఈ రాతిచిత్రాలు కోకాపేట, గుండ్ల పోచంపల్లి తావులలో రాతిచిత్రాలలోని ఎనుబోతులను పోలివున్నాయని, మైక్రోలిథ్స్ ఆ తావుననే లభించడంవల్ల వీటిని మీసోలిథిక్ పీరియడ్ అంటే ప్రస్తుతానికి 10వేల యేండ్ల కిందటివని నిర్ధారించవచ్చునని రాతి చిత్రాలని పుణులు, కొత్త తెలంగాణ చరిత్రబృందం సలహాదారులు డా.బండి మురళీధర్ రెడ్డి, చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ అన్నారు.

# పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

**చెక్ లిస్ట్ ప్రకారం అన్ని చూసుకోండి.**

**పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బంది కలగకూడదు.**

**ఏర్పాట్లు బాగుండాలి.**

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఎలాంటి లోటుపాట్లు, గందం ˇగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.



సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి , తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం గ్రామ అభివృద్ధి ప్రత్యేక ధ్యేయం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దేవన గరి శేఖర్ తోపాటు గ్రామ వార్డు మెంబర్లు కొల్చారం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్దామని ఒక ప్రకటనలో తెలిపారు కొల్చారంలోని వీరభద్ర కాలనీ మరియు సాకలి మంగలి వాడల్లో నూతనంగా బోరు బోరు మోటార్లను కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు కొల్చారం గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఉప సర్పంచ్ రాణి గోపి వార్డు మెంబర్స్ కృష్ణ అంజనిపుత్ర వనమాల శ్రీధర్ డాక్టర్ బాలరాజు మరియు దేవన్న గారి ప్రశాంత్ సంతోష్ సిద్దు రాజం గారి సురేష్ అలీ ఆకుల సిద్ధ రాములు స్వామి తదితర కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై 2కే రన్...

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**





ఆర్బీఐ బ్యాంక్ ఆదేశాల మేరకు లిడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం-2026 కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బ్యాంకు అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 2కే రన్ ర్యాలీ నిర్వహించగా విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు సైబర్ నేరాల నివారణ,కేవైసీ,రీ-కేవైసీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఆర్థిక క్రమశిక్షణతో ఉంటూ మోసాలకు లోనుకాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.బ్యాంక్ అధికారులు, సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## షుగర్ ఉన్న వారు రాత్రిపూట జొన్న రొట్టె తింటే ఏం జరుగుతుంది..?

భారతదేశంతో సహా.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మధుమేహంతో బాధపడుతున్నారు. భవిష్యత్తులో ప్రతి ఏడుగురిలో నలుగురు డయాబెటిస్‌తో బాధపడే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. ప్రస్తుత కాలంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చాలా డయాబెటిస్ బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది..భారతదేశంతో సహా.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మధుమేహంతో బాధపడుతున్నారు. భవిష్యత్తులో ప్రతి ఏడుగురిలో నలుగురు డయాబెటిస్‌తో బాధపడే అవకాశం ఉందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా డయాబెటిస్ బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు మితిమీరి పెరిగిపోయే దీర్ఘకాలిక వ్యాధి.. ఇన్సులిన్ హార్మోన్ ఉత్పత్తి కాకపోవడం (టైప్ 1) లేదా శరీరం దానిని సద్వినియోగం చేసుకోలేకపోవడం (టైప్ 2) వల్ల ఇది సంభవిస్తుంది. దీనివల్ల తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే.. డయాబెటిస్ ఉన్న వారు రక్తంలో చెక్కెరను నియంత్రణలో ఉంచడం ముఖ్యం.. దీనికోసం ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తినాలి.. అయితే.. షుగర్ ఉన్నవారు రాత్రి వేళ జొన్న రొట్టె తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది అన్న సందేహాలను వ్యక్తపరుస్తుంటారు. దీని గురించి వివరంగా తెలుసుకుందాం..మధుమేహాన్ని పూర్తిగా నయం చేసుకోవడానికి లేదా నియంత్రించుకోవడానికి ఆహారంలో మార్పులు తప్పనిసరి. రోజువారీ ఆహారంలో ఒక పూట మిల్లెట్‌లను.. అంటే.. జొన్నలు, రాగులు, కొర్రలు వంటివి ఏదో ఒక రూపంలో తీసుకోవాలి. మరొక పూట అన్నం తినవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని, క్వాంటిటీ నియంత్రణ ముఖ్యమని తెలిపారు. మూడవ పూట పండ్లు, సలాడ్‌లు లేదా కూరగాయలను చేర్చుకోవాలని సూచిస్తున్నారు.అయితే.. షుగర్ ఉన్న వారు రాత్రిపూట జొన్న రొట్టెలు తినడం చాలా మంచిదని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. రాత్రిపూట ఒకటి లేదా రెండు జొన్న రొట్టెలను మాత్రమే తినాలి.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రూ.25 లక్షల లాపరోస్కోపిక్ పరికరాలు మంజూరు..

**ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక నిధులతో అత్యాధునిక శస్త్రచికిత్స సౌకర్యాలు...**
**ప్రభుత్వ ఆసుపత్రిలోనే లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు...**
**దుబ్బాక ప్రజలకు భారీ ఊరట..**



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రూ.25 లక్షల విలువైన జనరల్ సర్జరీ గైనకాలజీ లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స పరికరాలు మంజూరు. ఈ అత్యాధునిక పరికరాలను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేయడం జరిగింది. దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ లాపరోస్కోపిక్ పరికరాల ద్వారా జనరల్ సర్జరీ గైనకాలజీ విభాగాల్లో మినిమల్లి ఇన్వేసివ్ (తక్కువ కోతతో) శస్త్రచికిత్సలు నిర్వహించడానికి వీలు కలుగుతుంది. దీని వలనరోగులు త్వరగా కోలుకోవడం శస్త్రచికిత్స అనంతర సమస్యలు తగ్గడం ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం పేదమధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం తగ్గడం జరుగుతుంది ఇప్పటి వరకు పెద్ద శస్త్రచికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా ఇకపై దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు మహిళా రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఎంపీ శ్రీ రఘునందన్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రత్యేక నిధుల ద్వారా దుబ్బాక ప్రాంతానికి లభిస్తున్న అభివృద్ధి దుబ్బాక నియోజకవర్గ ప్రజల తరపున రూ.25 లక్షల విలువైన లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స పరికరాల మంజూరుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ చర్యతో దుబ్బాక ప్రాంతంలో ప్రజారోగ్య సేవలు మరింత మెరుగుపడి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని ఆశిస్తున్నామని వైద్యసిబ్బంది తెలియజేశారు.

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుదాం

**పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం**
**2026 ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**
**సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**



**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల–:– ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి కార్మిక వర్గాన్ని కోరారు ఈరోజు చేర్యాల మండలంలోని చుంచనకోట వీరన్నపేట గ్రామాలలో సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక రకాలుగా పనిచేస్తున్నటువంటి అమాలి కార్మికులు భవనిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ బీడీ ఉపాధి హామీ కూలీలు ఆశా వర్కర్లు అంగన్వాడి మధ్యాహ్న భోజనం కార్మికులు పెద్ద ఎత్తున కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు ఎండ కట్టడానికి అలాగే నాలుగు లేబర్ కోడ్ ల బిల్లు రద్దు చేయాలని ,పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని, కనీస వేతన చట్టాలను రద్దుచేసి బడా కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానా లు ఉన్నాయని ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్ప ఉందని వారికి లాభాలు వచ్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాటం చేయాలని అందులో భాగంగానే ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె లో అన్ని రకాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా మనం నిరసన తెలియజేసి సమ్మెను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ నాయకులు శిర్ల నర్సింలు, లింగయ్య, మల్లయ్య, శంకర్, చంద్రం,కుమార్, రాజయ్య పాల్గొన్నారు

## మల్లికార్జున నగర్ కాలనీ లో 1.00 కోట్ల సీసీ రోడ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి తో కలిసి కాలనీ మెయిన్ రోడ్ లో కొబ్బరికాయ కొట్టి 1.00 కోట్ల సీసీ రోడ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది.అలాగే కాలనీ లో రిటైనింగ్ వాల్ పనులు త్వరలోనే మంజూరు అయి పనులు ప్రారంభం అవుతాయి అని కార్పొరేటర్ గారు తెలిపారు.వారితో ప్రధాన కార్యదర్శి ఎం విఠల్, బలరాం, బాగయ్య, శాంతారాం, కాశీనాథం, అరుణ్ సింగ్, కిష్టయ్య,సత్యనారాయణ,వెంకటేశ్వర్లు,రఘుపతి,కృష్ణ రెడ్డి,నర్సింహ గౌడ్, నీలకంఠం, విఆర్ఎల్ఎన్ మూర్తి,శ్రీనివాస్ రావు,మహిపాల్ సింగ్,శ్రీనివాస్ రెడ్డి,శంకర్ చారి, బాలు ,కృష్ణమూర్తి,ప్రసాద్,రాజు,శ్రీరాములు,రాఘవ రావు తదితరులు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవాలి

**ఓటర్లను బెదిరిస్తే కఠిన చర్యలు**
**సిద్దిపేట పోలీస్ కమిషనర్ పెరుమాళ్ రశ్మీ**




**చేర్యాల ఫిబ్రవరి 10 :**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని, ఓటర్లను బెదిరిస్తే కఠిన చర్యలు తప్పు అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ పెరుమాళ్ రశ్మీ తెలిపారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటర్లు, వికలాంగులు, యువకులను పోలీస్ శాఖ ఎవరిని కూడా ఇబ్బందులకు గురిచేయవద్దని పోలీసు సిబ్బందికి సూచించారు. ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ బానోతు రమేష్ నాయక్, చేర్యాల ఎస్సై వేముల నవీన్, కొమురవెల్లి ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబు అవుతున్న విశ్వేశ్వరాలయం

**-ఆలయం ముందు అఖండ దీపం ఏర్పాటు**
**-ఈనెల 14 నుండి అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు**





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఈనెల 14వ తేదీ నుండి 17 వరకు మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయంలో 16వ వార్షికోత్సవంతో పాటు, మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలను పురస్కరించుకొని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లతో జాతరకు ముస్తాబు అవుతుందని ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తులు వేణుగోపాలాచార్య తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్, పాలక వర్గం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా 14వ తేదీ శుద్ధి పుణ్యహవచనం, 15 న రుద్రాభిషేకం, శివాభిషేకాలతో పాటు అఖండదీపం, కళాప్రసాద్ బృందంతో జాన పద సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తమండలిచే భజన కార్యక్రమం, రాత్రి 12:00 గంవలకు లింగోద్భవం ఆరగింపు, 16న శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, స్వామి వారి పల్లకి సేవా ఊరేంగింపు కార్యక్రమాలు, 17 న శత ఘరాభిషేకం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు హాజరు కావాలని ఆయన కోరారు.